


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

బుధవారం 24 - సెప్టెంబర్ - 2025
ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు

# ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం


## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ శ్రీభరత్




**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా విశాఖపట్నంలోని బురుజుపేటలో కొలువైన సుప్రసిద్ధ శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారిని విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం కల్పించారు. పండితులు ఎంపీకి, వేదాశీర్వాచనం అందచేసారు. ఈ సందర్భంగా శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి కటాక్షం ప్రజల అందరి మీద ఉండి, అందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు ఎంపీ శ్రీభరత్ తెలియజేసారు.


KTV | మాట | YUPKAR TV

GRAND LAUNCH
KANCHARLA MEDIA GROUP
OCTOBER 29-2025

BECOME A FOUNDER VENDOR :
- LIFETIME PRIVILEGES
- SPECIAL TARIFFS & BENEFITS
- MANASULO MATA DAILY NEWS PAPER YUPKAR ENTERTAINMENT CHANNEL AND OTHER PLATFORMS OF OUR KMG.

LIMITED SLOTS – HURRY UP!
CALL NOW : +91 8914540746
+91 7386194588


# ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించండి

### జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించాలి, జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, గ్రామీణ నీటిపారుదల శాఖ, బ్యాంకింగ్, లేబర్, డ్వామా, జి.ఎస్.డబ్ల్యు, పంచాయతీరాజ్ శాఖలపై జిల్లా అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ లో పెండింగ్ లో ఉన్న పిర్యాదులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి హెచ్ఆర్డి మంత్రివర్యులు లోకేష్ సూచనలు పిజిఆర్ఎస్ అర్జీదారుల మనోవేదనలు సమీక్షించారు. ముందుగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ



చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. మొండి బకాయిలు క్లిర్ అయితే కొత్త ఋణలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వారానికి ఒక టార్గెట్ పెట్టుకొని ఋణల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా

2వ పేజీలో




WE ARE HIRING!
JOIN OUR TEAM
KANCHARLA KTV NEWS
మనసులో మాట
YUPKAR TV
WANTED STAFF :
- VIDEO EDITORS
- WANTED NEWS REPORTERS
- ANCHORS[MALE&FEMALE]
- CAMERAMAN/PHOTOGRAPHER
- SCRIPT WRITERS/SUB-EDITORS
- EXECUTIVE/PROMOTERS FOR MARKETING

CONTACT
8985114342
91600 61909



KTV | మాట | YUPKAR TV

ఇప్పుడు వెండర్స్ & పార్ట్నర్స్‌కి ఆహ్వానం
కంచర్ల మీడియా గ్రూప్ – త్వరలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద మీడియా ప్లాట్‌ఫారమ్‌గా ఎదగడానికి ముందుకు వస్తోంది.
మా శక్తివంతమైన వేదికలు:
- మనసులో మాట డైలీ న్యూస్‌పేపర్
- కే టీవీ న్యూస్
- యుప్‌కర్ ఎంటర్‌టైన్‌మెంట్

ప్రారంభ వెండర్స్ కోసం ప్రత్యేక లాభాలు
- మా గ్రాండ్ లాంచ్ వరకు (29 అక్టోబర్ 2025) అన్ని ప్లాట్‌ఫార్మ్స్‌లో ఉచిత ప్రకటనలు
- ప్రత్యేక ఫౌండర్ టారిఫ్‌లు – కేవలం ప్రారంభ భాగస్వాముల కోసం అత్యల్ప ధరలు
- ఫౌండర్ పార్ట్నర్‌గా గుర్తింపు – జీవితకాల ప్రాధాన్యం & ప్రీమియం ట్రీట్మెంట్
- మల్టీ ప్లాట్‌ఫార్మ్ రీచ్ – పేపర్ + టీవీ + ఎంటర్‌టైన్‌మెంట్ + భవిష్యత్తులో డిజిటల్ & OTT

మీ బ్రాండ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అంతటా అపూర్వమైన విజిబిలిటీ పొందబోతుంది.
- గ్రాండ్ లాంచ్: 29 అక్టోబర్ 2025

ఇది మీ వ్యాపారాన్ని పెంచుకునే జీవితంలో ఒకే ఒక్క అవకాశం.
ఈరోజే కంచర్ల మీడియా గ్రూప్ ఫౌండర్ ఫ్యామిలీలో చేరండి.

సంప్రదించండి
+91 73861 94588
+91 8914540746
ఇమెయిల్:
KANCHARLAMEDIA@GMAIL.COM
www. వెబ్‌సైట్ .com
ADMIN@KANCHARLATV.COM

# వీధి విక్రయదారులకు మేలు చేసేందుకే ఆపరేషన్ లంగ్స్

**- అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు**
**- అపోహలు, వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు**
**- యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి**



**విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :**ఆపరేషన్ లంగ్స్ పేరుతో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమం అమలు వారి మేలుకోసమేనని యూసీడి పీడీ సత్యవేణి తెలిపారు. ఫుట్ పాత్, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందన్నారు. అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని ఆమె స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దనిహా వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం మరియు వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించండి

**ఒకటి తరువాయి**

ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారులు సంబంధిత సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయనుకోవాలన్నారు. డిజిటల్ ద్వారా బ్యాంక్ లింకేజి చేయాలన్నారు. తదుపరి డ్వామా సమీక్షలో ప్రాజెక్ట్ అధికారి డా విద్యాసాగర్ నేటికీ చేపట్టిన పనులు వివరించారు. పనికి ఆహార పథకం పనులు ఎలా మంజూరు చేయాలో ప్రణాళికలు చేసుకోవాలన్నారు. చేసిన పనులు పూర్తి నాణ్యత ఉండేలా చూడాలన్నారు. మండల స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి మొక్కలు పంపిణి, చేపట్టిన పనులు వివరించారు. 30వేల ఎకరాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగాలన్నారు. ముఖ్యమంత్రి కలెక్టర్ కాన్ఫిరెన్స్ లో నిర్దేశించిన అంశాలపై సమీక్షించారు. గ్రౌండ్ వాటర్ అభివృద్ధికి డ్వామా డ్రింకింగ్ వాటర్, ఇరిగేషన్ శాఖలు కలసి ఒక బృందంగా ఏర్పాటు అయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆర్.డబల్యూ. జెజెఎం పనులపై సమీక్షించారు. నేటికీ పూర్తి అయిన హారఘర్ జల్ పనులు వివరించారు. మండలాల వారీగా చేపట్టిన పనులపై మండల డిఈ, జెఇలతో మాట్లాడి ఆరాతీశారు. నేటికీ ప్రారంభం కానీ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలపై ఈకెవైసి, కౌశల్ పై సమీక్షిచ్చారు. ఎమ్.పి.డి.ఓలు వీక్లీ సమీక్షలో ఈకెవైసి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఆటో డైవర్ సేవలకు సంబంధించి లబ్దిదారుల పెండింగ్ లో ఉన్న దరఖాస్తూలు వెరిఫికేషన్ ఈరోజు రాత్రిలో పూర్తి కావాలన్నారు. అలాగే బ్యాంకింగ్, లేబర్ సమీక్షా జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, చింతూరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరద్వాజ్, డ్వామా ప్రాజెక్ట్ అధికారి డా. విద్యాసాగర్ (వర్చువల్), పాడేరు కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యేక ఉప కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, సిపిఓ ప్రసాద్, డిఎల్పిఓ పి ఎస్ కుమార్, ఎల్డిఎమ్ పి. మత్తు నాయుడు, డిపిఓ కె.పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు పనులు పరిశీలించిన కూటమి నాయకులు



**పెందుర్తి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జీవిఎంసీ 95వ వార్డు పరిధి, పురుషోత్తపురంలోని కంఫర్ట్ హౌస్ అవుట్ గేట్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు 40.90 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను కూటమి నాయకులు మంగళవారం పరిశీలించారు. పెందుర్తి జనసేన సీనియర్ నాయకులు పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కి గోవింద్, పెందుర్తి తెలుగు యువత అధ్యక్షులు కోటిబని శ్రీను యాదవ్, చీర రాజు, కోరడా శ్రీను, దాకారపు ఈశ్వరరావు, జోగ ఏర్నిరాజు, బాదంపూడి కృష్ణ, ఉరిటి శ్రీను, నమ్మి ఆశోక్ తదితర ఉమ్మడి కూటమి నాయకులు ఆ పనుల్ని పరిశీలించి, కాంట్రాక్టర్లతో మాట్లాడి నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అదికారులు, కాంట్రాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా లక్కీ గోవింద్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబుకు క్రుతజ్ఞతలు తెలియచేసారు. ప్రజల కష్టసు:ఖాలు తెలుసుకొని ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# సర్వీస్ సెటిల్‌మెంట్ వద్దు..ఉపాధే కావాలి

**గరివిడి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** తమకు సర్వీసు సెటిట్‌మెంట్ వద్దని, ఉపాధి కావాలని డిమాండ్ చేస్తూ దేవాడ మైన్స్ డిఎఫ్ఎన్ సెంటర్‌లో కార్మికులు విజయనగరం జిల్లా మైన్స్ వర్కర్స్‌యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మంగళవారం నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. ఈ దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ ప్రారంభించారు. అనంతరం కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆర్‌బిఎస్ఎస్ఎఫ్ఎన్ అండ్ దాస్ కంపెనీ పరిధిలోని దేవాడ మైన్స్ లీజు ఈ ఏడాది జనవరి 23న, సదానందపురం మైన్స్ లీజు సెప్టెంబర్ 14తో పూర్తయ్యిందని, ఈనేపథ్యంలో ఈ మైన్స్ పరిధిలోనూ, వీటి ఆధారంగా గత 10నుంచి 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న గరివిడి, గుర్ల, చీపురుపల్లి మండలాలకు చెందిన 503 మంది కార్మికులను విదులనుంచి తొలగించి సర్వీసు సెటిల్ వెంట్ చేస్తామని యాజమాన్యం నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఈ నోటీసులపై న్యూఢిల్లీ సెంట్రల్ లేబర్ కమిషనర్ వారి కార్యాలయంలో ఒకసారి, వర్చువల్‌గా మూడు సార్లు గత నెల రోజులుగా చర్చలు జరిగాయని వివరించారు. ఈ లీజు పూర్తయ్యింది కాబట్టి సెటిల్ మెంట్ చేసేస్తాను అని యాజమాన్యం వాదన వినిపించిందని, మరోవైపు లీజు పూరైన మైన్స్‌కు మళ్లీ టెండర్లలో యాజమాన్యం పాల్గొంటున్నదని తెలిపారపు. ఈ నేపథ్యంలో తమకు సర్వీసు సెటిల్ చేయవలసిన అవసరం లేదని, ఒకవేళ ఈ యాజమాన్యానికి టెండర్లు రాకపోతే అప్పుడు మాత్రమే ఈ విషయం మాట్లాడుతామని అన్నారు.

# ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తత తప్పనిసరి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఎస్కార్ట్ విధులకు బయలుదేరే ముందు నిందితులపై నమోదైన కేసులు, వారి నేర చరిత్ర, నేరాల తీవ్రత గురించి సిబ్బందికి అధికారులు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. కోర్టు కానిస్టేబుల్స్, ఎస్కార్ట్ పోలీసులు, జైలు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ముద్దాయిని చట్టప్రకారం సంకెళ్లతో భద్రంగా బంధించడం తప్పనిసరి. రిమాండ్ ఖైదీలు, కరడుగట్టిన నేరస్థులు, పునరావృత నేరస్తుల విషయంలో అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలి. ఎస్కార్ట్ వాహనం మధ్యలో ఆగిన సందర్భంలోనూ, ముద్దాయిపై నిరంతరం నిఘా ఉంచాలి. ముద్దాయి అవసరాల నిమిత్తం వాహనం ఆపినపుడు కనీసం ఇద్దరు సిబ్బంది పూర్తిగా అప్ర మత్తంగా ఉండాలి. అలాగే, ఎస్కార్ట్ బాధ్యతల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్తుహిన్ సిన్హా ఐపీఎస్ స్పష్టం చేస్తూ... "ముద్దాయిల ఎస్కార్ట్ విధులు అత్యంత అప్రమత్తతతో, చట్టబద్ధతతో, వృత్తి నిబద్ధతతో నిర్వహించాలి. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడదు" అని తెలిపారు.





# నేరాలకు నియంత్రణకు పోలీసింగ్ : ఎస్పి



**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** సమాజంలో మారుతున్న నేరాలకు అనుగుణం గా పోలీసుల పని తీరు మార్చు కోవాల్సి ఉంటుందని, అందుబాటులో ఉన్న టెక్నాలజీ మరియు ఇతర సాంకేతిక విధానాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఎస్పి ఎఆర్ దామోదర్ సూచించారు. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో వ్యవహరించా లన్నారు. గతంలోని పోలీసింగుకు ప్రస్తుత పోలీసింగులో ఎన్నో మార్పులు వచ్చాయని, కొత్త తరహా నేరాలు సైబరు క్రైం, వైట్ కాలర్ నేరాలు, గంజాయి, మాదక ద్రవ్యాలు, పోక్సో కేసులు వంటి పెరుగుతున్నా యన్నారు.నమోదవుతున్న కేసులకు అనుగుణంగా పోలీసుల పని తీరును మెరుగు పర్చుకోవాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తన, నడవడికకు అనుగుణంగా వారిపై కఠిన చర్యలు చేపట్టా లన్నారు. సైబరునేరాలు, మాదక ద్రవ్యాలు, మహిళల భద్రత,గంజాయి, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలనితెలిపారు. సమావేశంలో ఎఎస్ పి పి.సౌమ్యలత, ఎఆర్ అదనపుఎస్పి డిఎస్పిలు, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# జానపద అకాడమీ చైర్మన్ కు ఎమ్మెల్యే పంచకర్ల శుభాకాంక్షలు





**పెందుర్తి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా డాక్టర్ వంపూరి గంగులయ్య మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొని తమ ప్రదర్శనలతో అలరించారు. ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గంగులయ్య సారథ్యంలో రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ఆశాభావం వ్యక్తం చేసారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# వైభవంగా శ్రీ కొత్తమ్మ తల్లి జాతర



**టెక్కలి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శ్రీకాకుళం జిల్లా ప్రజల ఆరాధ్య దేవత, టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళిలో



గల శ్రీ కొత్తమ్మ తల్లి 100 వ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గ్లోబెల్ యంగ్ లీడర్ కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారు.

ముందుగా అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రులు ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జేసీ, ఎస్పీ , సీనియర్ నాయకులు కింజరాపు హరివర ప్రసాద్, కింజరాపు ప్రభాకర్, పార్టీ నాయకులు, టెక్కలి , శ్రీకాకుళం ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భక్తులు భారీగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న గవర కార్పొరేషన్ డైరెక్టర్

**పెందుర్తి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** దుర్గాదేవి శరన్నవరాత్రి సందర్భంగా పెందుర్తిలో పలు అమ్మవారి మండపాలను ఆంధ్రప్రదేశ్ గవర కార్పోరేషన్ డైరెక్టర్, పెందుర్తి గౌరీ సేవా సంఘం అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు సందర్శించారు. ఉత్తరాంధ్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గల దుర్గాదేవి గుడిలో స్వర్ణకవచాలకృత అవతారంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసారు. అనంతరం ప్రశాంత్ నగర్ దుర్గాదేవి గుడిలో రజిత అలంకరణ, ఆ తర్వాత రాతిచెరువు భూలోక అమ్మవారి గుడి ఆవరణలో దుర్గాదేవిని, పెందుర్తి వేగి వారి వీధిలో గల దుర్గాదేవిని బాల త్రిపుర సుందరి అవతారంతో, మోటార్ యూనియన్ వారి ఆధ్వర్యంలో దుర్గాదేవిని మరియు పెందుర్తి పాత ఊరులో దుర్గాదేవి మాత అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్న పరమేశ్వరరావు ప్రత్యేక



పూజలు చేసారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థన చేసినట్లు ఆయన తెలిపారు.



# నేటి నుంచి ఆర్ఎస్‌కె వద్ద ధర్నా

**శృంగవరపుకోట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** మండలంలోని మూల బొడ్డవర రైతు సేవా కేంద్రం వద్ద జిందాల్ భూ నిర్వాసితులు బుధవారం నుంచి నిరసన తెలిపేందుకు పోలీసులు పోలీసులు అనుమతి ఇచ్చారని జిందాల్ భూ నిర్వాసితులు మంగళ వారం తెలిపారు. ఈ సందర్భంగా వారు బొడ్డవరలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జిందాల్ సంస్థ తమ భూములను తీసుకుని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందని నేటికి 95 రోజులుగా నిరసన చేపడుతున్నామని చెప్పారు. నిరసన చేయడానికి అనుమతి కోరుతూ పలుమార్లు దరఖాస్తులు సమర్పించామని పోలీసులు తిరస్కరించడంతో న్యాయ స్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. ఇప్పుడు న్యాయ స్థానం ఆదేశాలతో తమకు నిరసన తెలుపుకునేందుకు పోలీసులు ఎట్టకేలకు అనుమతులిచ్చారన్నారు. అది కూడా తమ గొంతులు ఎవరికీ వినపడకూడదని మోసపూరిత ఆలోచనతో, ప్రధాన రహదారికి, జనావాసానికి దూరంగా ఉన్న మూలబొడ్డవర రైతు సేవా కేంద్రం వద్ద నిరసన చేసుకోవడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. తమ నిరసనను అణచివేయాలని, తమ ఆవేదనను ఈ ప్రపంచానికి తెలియ కుండా చేయాలని చేస్తున్న కుట్ర అని



అన్నారు. బుధవారం నుండి ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిరసన తెలియజేస్తామని నిర్వాసితులు వెల్లడించారు. పోలీస్ నిర్బంధాలతో ఉద్యమాలు ఆగిపోవు: సిపిఎం పోలీసుల నిర్బంధాలతో ఉద్యమాలు ఆగిపోవని సిపిఎం నాయకులు చల్లా జగన్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బొడ్డవర వద్ద జిందాల్ బాధితులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిందాల్ బాధితులను ఆదుకోవలసిన అధికారులు, ప్రభుత్వం జిందాల్ యాజమాన్యం చెప్పిన విధంగా వారికి అనుకూల నిర్ణయాలే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. సిపిఎం పార్టీ, రైతు సంఘం విధానమే పేద రైతులు, పేదల తరపున పోరాటం, అభాగ్యులకు న్యాయం చేయడం అన్నారు. జిందాల్ మోసాలకు సర్వం కోల్పోయిన నిర్వాసితులకు అండగా ఉండి వారికి మద్దతుగా నిలవడం ఏ చట్టం కింద తప్పవుతుందో చెప్పాలన్నారు. 95 రోజుల పోరాటంలో ఎక్కడా అశాంతి కలిగించలేదన్నారు. సమస్య పరిష్కారం చేయకుండా ఉద్యమాన్ని పోరాటాన్ని పోలీసులు చేతుల్లోకి తీసుకొని అణచివేయాల నుకోవడం అవివేకం అన్నారు. సమస్య ఉన్నప్పుడు ఉద్యమాలు తిరుగుబాటు ఉ ంటుందన్నారు. ముందుగా ఆ సమస్యకు పరిష్కారం వెతకాలి తప్ప నాయకులను నిర్బంధించడం, కేసులు పెట్టి నిర్వాసితులకు వ్యతిరేకంగా, జిందాల్ యాజమాన్యానికి అనుకూల చర్యలు తప్పు అన్నారు. అంతిమ విజయం నిర్వాసితులదేనని అన్నారు. ప్రతిరోజు ఇళ్లకు పోలీసులు పంపించడం, మార్గమధ్యంలో అడ్డుకొని స్టేషన్‌కి రావాలని పిలవడం, స్టేషన్‌లో రోజంతా నిర్బంధించడం, పోలీసులు కొత్త సాంప్రదాయానికి తెరలేపారన్నారు.

# ఎరువుల కోసం రైతుల బైఠాయింపు



**గుర్ల ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** యూరియా కోసం రైతులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎడిఎ చెప్పిన మాట ప్రకారం యూరియా ఇస్తారని తెల్లవారేసరికి రైతులంతా గుర్ల డీలర్ వద్దకు చేటరుకున్నారు. యూరియా కావాలని డీలర్‌ను అడగడంతో సంబంధిత డీలర్ వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి స్లిప్‌లు రాయించుకొని రావాలని రైతులకు చెప్పారు. రైతులంతా వ్యవసాయ కార్యాలయానికి వెళ్లారు. ఇక్కడ స్లిప్‌లు ఇవ్వడం లేదని, డీలర్ వద్ద ఎరువులు ఉన్నాయి అక్కడ ఇస్తారని చెప్పడంతో రైతులు అక్కడకు మళ్లీ వెళ్లారు. అక్కడ కూడా ఇవ్వకపోవడంతో అధికారులు, డీలర్ తీరుపై విసుగెత్తిని రైతులు నిస్సహాయ స్థితిలో రోడ్డు పై భైఠాయించి నిరసన తెలిపారు. యూరియా కోసం వస్తే అటు అధికారులు, ఇటు డీలర్ తమతో ఆడుకుంటున్నా రని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో యూరియా ఇవ్వకపోతే ధర్నాని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంతకవిటి : మండలం లోని సిరిపురం రైతు సేవా కేంద్రానికి మంగళవారం 10 మెట్రిక్ టన్నుల యూరియా రావటంతో రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైతులకు చాలీచాలని 224 యూరియా బస్తాలు రావటంతో యూరియా అందుతుందో లేదో అని అన్నదాతలు ఒక్కసారిగా రైతు సేవా కేంద్రం తలుపులు తోసి లోపలికి చొరపడ్డారు. దీంతో ఉ ద్రిక్తత వాతావరణం నెలకొంది. ఒక్క కానిస్టేబుల్ మాత్రమే రావటంతో రైతులను అదుపు చెయ్యలేకపోయారు. దీంతో రైతుల మధ్య తోపులాట జరిగింది. రైతులందరికీ సరిపడ్డ యూరియా వచ్చినప్పుడు మాత్రమే పంపిణీ చెయ్యాలని కొంత మంది రైతులు ఎఒ సిబి యశ్వంత్‌రావును కోరారు. దీంతో యూరియా పంపిణీని నిలిపివేశారు. ఫలితంగా యూరియా కొరత తీరేది ఎప్పుడు? పంటలు పండేది ఎప్పుడు? అని అన్నదాతలు నిరాశతో ఇంటి ముఖం పట్టారు. కాగా తలతంపర, బిల్లానిలోని 10మెట్రిక్ టన్నుల యూరియాను రైతు సేవా కేంద్రం ద్వారా పోలీసుల సమక్షంలో తహశీల్దార్ బి.సుదర్శన్‌రావు, ఎఒ సి.బి యశ్వంత్ రావు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు.

# జాతర విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం పైడితల్లమ్మ అమ్మవారి సిరిమాను జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, జిల్లా ఎస్పి ఎ.ఆర్. దామోదర్ సూచించారు. మంగళవారం స్వయంగా సిరిమాను తిరిగే ప్రదేశాలు, భక్తుల రాకపోక మార్గాలు, వాహన పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైడితల్లమ్మ జాతర ఉత్సవం ఉత్తరాంధ్ర సాంస్కృతిక చిహ్నమని, లక్షలాది మంది భక్తులు వచ్చే నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు లేకుండా చూడడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పార్కింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వైద్యశిబిరాలు వంటి అన్ని సౌకర్యాలు సమగ్రంగా అందుబాటులో ఉండాలన్నారు. జాతర



ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పి ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ సిరిమాను జాతరలో భక్తుల రక్షణ కోసం సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయనున్నామన్నారు. ముందుగా అమ్మవారి క్యూలైనులను, సిరిమాను తిరిగే అమ్మవారి గుడి నుండి కోట వరకు పరిశీలించారు. ప్రసాదాల పంపిణీ, మీడియా పాయింట్ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం పూజారి ఇంటి వద్ద చేపట్టనున్న సిరిమాను తయారీ, అక్కడి నుంచి గుడి వరకు సిరిమాను తరలించే విధానం తెలుసుకుని ఆ మార్గమంతా పరిశీలించారు. పరిశీలనలో ఆర్‌డిఓ కీర్తి, ఎసిపి సౌమ్యలత, దేవాదాయశాఖ ఎసి శిరీష, మున్సిపల్ కమిషనర్ నల్లన్నయ్య, తహశీల్దారు కుర్మనాథ్, పూజారి బంటుపల్లి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్



**గుమ్మలక్ష్మీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జియ్యమ్మవలస మండలం రావాడ, వట్టిగెడ్డ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయింది. దీంతో రైతులు వరద నీరు పంట పొలాలపై పడడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై చినమేరంగి నీటి సంఘం అధ్యక్షులు వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్‌చైర్మన్ ముంజేటి ప్రసాద్ వెంటనే స్పందించి కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ స్థానంలో ఇసుక బస్తాలతో గండిని పూడ్చారు. ప్రస్తుతం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు చేపట్టారు. భారీ వర్షాల వల్ల కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ విషయాన్ని రావాడ–వట్టిగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు చైర్మన్ ఎం.సత్యం నాయుడు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరారు.

# కౌలు రైతుకు యూరియా కష్టాలు



**జామి ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కౌలు రైతుల ఎరువుల కష్టాలు వర్ణనాతీతం. జిల్లాలో ఎరువులు కొరత తీవ్రమైన తరుణంలో కౌలు రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. బస్తా యూరియా కోసం ఎక్కడకు వెళ్లాలో.. ఎవరిని అడగాలో అర్ధం కాక నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు మాత్రం ఈ - క్రాప్ చేసుకున్న రైతుకు ఎకరాకు బస్తా ఎరువు మాత్రమే ఇస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో కౌలు రైతుల ఎరువు కష్టాలు గ్రామాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. జామి మేజరు పంచాయతీ అప్పన్నపాలెం గ్రామంలో రొంగలి వెంకటరావుకు సెంటు భూమి కూడా లేదు. కానీ ఆ కుటుంబం 7 ఎకరాలు కౌలుకు సాగు చేస్తుంది. అందులో ఒకరిద్దరు భూ యజమానులు ఈ %-% క్రాప్ చేసుకునే అవకాశం ఇవ్వడంతో వారికి మూడు బస్తాలు వరకు ఎరువు దొరుకుతోంది. మిగిలిన నాలుగు ఎకరాల పంటకు యూరియా అందని పరిస్థితి. ఒక్క వెంకటరావు కుటుంబమే కాదు. ఈ గ్రామంలో 40 కుటుంబాలకు 20 కుటుంబాలు కౌలు వ్యవసాయం చేసుకుని బతికిన వారే. దీన్ని బట్టి మండలంలో, జిల్లాలో కౌలు రైతుల ఎరువు కష్టాలు ఎంత తీవ్రమైనవో అర్ధం చేసుకోవచ్చు. మండలంలో ఈ ఖరీఫ్ కు 900 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారులు నివేదికలు ఉన్నప్పటికీ, ఇప్పటికి కేవలం 700 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఇంకా 200 మెట్రిక్ టన్నుల కొరత ఉంది. ఇప్పటి వరకు జరిగిన పంపిణీలో అధికార పార్టీ, పలుకుబడి ఉన్నవారు జోక్యంతో సాధారణ రైతుకు ఎరువు అందడం గగనమవుతోంది. మొత్తానికి సామాన్య రైతు మొదలుకొని, కౌలు రైతు వరకు ఎరువులు కోసం పడిగాపులు కాస్తున్న పరిస్థితి. వ్యవసాయ అధికారులను ప్రజాశక్తి వివరణ అడుగగా, ఈ - క్రాప్ అయినా జాబితా ప్రకారమే ఎరువులు పంపిణీ చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కౌలు రైతులకు ఎరువులు అందించే విదంగా చర్యలు చేపట్టాలను రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆర్ఎస్కెలో యూరియా పంపిణీ జామి రూరల్: మండలంలోని వెన్నె, జామి రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం యూరియా పంపిణీ చేశారు.

రైతులకు క్యూ పద్ధతిలో ఈకెవైసి చేసి స్లిప్‌లు ఇచ్చారు. వెన్నెలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వి. నరసింహం, ఎంపిటిసి రాయవరపు సత్యం, పంచాయతీ కార్యదర్శి ఎన్.రమణరావు, జామి వ్యవసాయ, సచివాలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డెంకాడ: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం, సాయి కృష్ణ రైతు మిత్ర గ్రూప్ ఎరువుల షాపుల వద్ద మంగళవారం ఎఒ టి.సంగీత, తహశీల్దార్ రాజారావు, ఎస్ఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని సంగీత మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా విడతల వారీగా తీసుకువచ్చి పంపిణీ చేస్తున్నామన్నారు. సోమవారం మండలానికి 48 మెట్రిక్ టన్ల యూరియా వచ్చిందని, ఈ యూరియాను మంగళవారం మండలంలోని పెదతాడివాడ, పినతాడివాడ, సింగవరం, నాతవలస, నగరం పేట, మహంతిపేట, గుండాలపేట, రఘుమండ గ్రామాల రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ రామకోటి, వివిఎలు లెనిన్, రాంబాబు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీలో ప్రోటోకాల్ రగడ.. సమావేశాన్ని బహిష్కరించిన సభ్యులు

**శ్రీకాకుళం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కు ఇటీవల పాలకొండలో జరిగిన అవమానంపై సభ్యులు తీవ్రంగా ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్తు సమావేశం మందిరంలో ఆదివారం జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ పాలకొండ మండల సమావేశానికి వెళు న్న తనను ఎంపీడీవో,పోలీసులు అడ్డుకుని, నెట్టి వేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా తాను పాలకొండ నియోజకవర్గాన్ని ఆప్షనల్ గా తీసుకున్నానని తనని అక్కడికి వెళ్ళనీయకుండా అడ్డుకుని తీవ్రంగా అవమానపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన ఎంపీడీవోపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ అంశంపై పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు ఎంపీపీలు ఎమ్మెల్సీ ని అవమానించడంపై తీవ్రంగా ధ్వజ మెత్తారు. మండలం, పంచాయతీల్లో జరుగుతున్న పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు తమను పిలవకుండా పాల్పడుతున్నాడని మండిపడ్డారు. దీనిపై జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, సభ్యులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో సభ్యులంతా సమావేశ మందిరం నుంచి బయటికి వచ్చేసారు.



## ఎయు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిందే

విశాఖపట్నం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. తొలుత సమస్యలు పరిష్కరించేంత వరకు ఇక్కడ నుంచి కదిలేదేలేదని విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. పది మంది విద్యార్థులు మాత్రమే లోపలికి వెళ్లి అధికారులకు వినతి పత్రం ఇవ్వాలని వారితో మహారాణిపేట పోలీసులు తెలిపారు. దీనికి ఎస్ఎఫ్ఐ నాయకులు అభ్యంతరం చెప్పారు. తాము లోపలికి వెళ్లబోమని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్థాయి అధికారులు తమ వద్దకు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను, విద్యార్థులను అక్కడి నుంచి వెళ్లగొట్టడానికి పోలీసులు బల ప్రయోగం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లాలం జగ్గు నాయుడు, అధ్యక్షుడు పి అజరు, ఆంధ్రా యూనివర్సిటీ కమిటీ కన్వీనర్ డి వెంకటరమణ, ఎం అంజలి తదితర విద్యార్థి నాయకులను, విద్యార్థులను 26 మందిని ఈడ్చుకుంటూ వాహనాల్లో ఎక్కించి అరెస్ట్ చేశారు. మహారాణి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# డోలీ గ్రామాలకు తొలి ప్రాధాన్యత : కలెక్టర్

సీతంపేట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : స్థానిక ఐటిడిఏ ద్వారా చేపడుతున్న రోడ్డు పనుల్లో డోలీ గ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐటిడిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో పదో తరగతి పాసైన విద్యార్థులు తప్పనిసరిగా ఇంటర్‌లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమల య్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. వైద్యశాఖకు సంబంధించి మలేరియా, టిబి, డెంగీ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 50 పీవీటిజీ హౌమ్ స్టేలు లక్ష్యం కావాలిలి ఐటిడిఎలో పర్యాటకుల కొరకు 50 పీవీటిజీ హౌమ్ స్టేలను సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అడాలి వ్యూపాయింట్ సందర్శన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. సీతంపేట చుట్టు పక్కల సుందరమైన ప్రదేశాలున్నాయని, అయితే వచ్చే పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అవసరమైన వసతుల్లేవని అన్నారు. ఇందుకోసం ఈ ఏడాది ఐటిడిఏ ద్వారా వ్యూ పాయింట్స్, జలపాతాలు చుట్టుపక్కల 50 పీవీటిజి హౌమ్ స్టేలను నిర్మించేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు స్థానిక యువతకు రుణాలు మంజూరుచేయాలని, పర్యాటకుల కొరకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆడలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని, పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని సంబంధిత ఇంజినీరింగ్



అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. వ్యూ పాయింట్‌లో కాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వల్ల సహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ రమాదేవి, డిఇ నాగభూషణం, ఎపిఒ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరాలతో మెరుగైన సేవలు



పార్వతీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని పెదబొండపల్లి పిహెచ్‌సిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న వైద్య పరీక్షలు పరిశీలించారు. వైద్య శిబిరాన్ని ఎంత మంది ప్రజలు వినియోగించుకున్నారు, ఆరోగ్య సమస్యలు, చికిత్సా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ప్రజలు ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు జి.ధరణి, పిఎల్ గోపాలకృష్ణ, స్పెషలిస్ట్ వైద్యులు కామేశ్వరి, భరత్ చంద్ర, రమ్య, ఆయుష్ వైద్యులు సుశీల, డెమో సన్యాసిరావు, సూపర్వైజర్లు వెంకట నాయుడు, జయలక్ష్మి, శంకర్, వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. 290మందికి వైద్య పరీక్షలు వీరఘట్టం : మండలంలోని వీరఘట్టం, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని కంబర, నీలానగరం గ్రామాల్లో మంగళ వారం ఎస్ ఎన్ ఎస్ పి ఎ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యాధికారులు ఎం.సాయి కుమార్, గణేష్, గౌతమ్ 290 మందికి వైద్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులు, రక్తపోటు, మధుమేహ, కేన్సర్, సికిల్ సెల్, తదితర రకాలైన రోగులకు ప్రత్యేక వైద్యతనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. 163 మందికి వైద్య సేవలు పాచిపెంట : స్వస్త్ నారీ స్వశక్త్ అభియాన్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక సచివాలయం వద్ద వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 163 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దండి ఏడుకొండలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆది కర్మయోగిపై పిఒ సమీక్ష

పార్వతీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : ఆది కర్మయోగి అభియాన్ కింద సిద్ధం చేసిన విజన్ ప్లాన్‌ను ఎంపిడిఒలు పునః పరిశీలించి ఐటిడిఏకు సమర్పించాలని జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశిం చారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో ఆది కర్మయోగి అభియాన్‌పై ఎంపిడిఒలు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలతో జేసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కురుపాం, కొమరాడ, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, పాలకొండ, భామిని, వీరఘట్టం మండలాల్లోని 165 గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలు కానుందని తెలిపారు. ఈ 165 గ్రామాల్లో గల 949 హేబిటేషన్లను కవర్ చేస్తూ గ్రామ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇదివరకే ఆదేశించామని తెలిపారు. అందులో భాగంగా



ఈనెల 6 నుంచి ఇప్పటి వరకు నిర్దేశించిన షెడ్యూలు మేరకు ప్రతి హేబిటేషనును కవర్ చేస్తూ గ్రామసభలు నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేశారు. 5 గ్రామాలు మినహా మిగిలిన 160 గ్రామాల్లో గ్రామ కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైందని, బుధవారం వరకు సమయం ఉన్నందున ఆ గ్రామాలకు చెందిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన గ్రామ కార్యాచరణ ప్రణాళికను సమర్పించడంతో పాటు ఆది కర్మయోగి వెబ్ సైట్ నందు నమోదు చేయడం పట్ల అవగాహన ఉండాలన్నారు. సమావేశంలో ఐటిడిఏ ఎపిఒ ఎ.మురళీధర్, పలువురు ఎంపిడిఒలు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

పాలకొండ ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి పట్టణంలో మంగళవారం పర్యటించారు. కోట దుర్గమ్మ వారి దర్శనంతో పాటు ఉత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం పనితీరుపై సమీక్షించారు. ముందుగా ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ, సిబ్బంది అతిథి మర్యాదలతో కలెక్టర్‌ను ఆలయంలో తీసుకెళ్లి ప్రధాన అర్చకులు లక్ష్మీ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. పశుసంవర్ధక శాఖ నుంచి అధికారికంగా ఆలయానికి ఆనుకొని స్థలం వస్తే ఆలయ అభివృద్ధి జరుగుతుందని పట్టణ టిడిపి అధ్యక్షులు గంట సంతోష్ కుమార్ కలెక్టర్ దృష్టి తీసుకురాగా, వెంటనే దీనిపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని సబ్ కలెక్టర్ పవర్ స్వప్నల్ జగన్నాథ్‌కు సూచిం



చారు. అదేవిధంగా ఆలయంలో జరుగుతున్న అన్నప్రసాద కార్యక్ర మాన్ని పరిశీలించారు. ఎంతమందికి భోజనానికి వస్తారని ఎంత నిధులు అవుతున్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి స్థానిక నగర పంచాయతీకి చేరుకొని కార్యాలయం అస్తవ్యస్తంగా ఉండడంతో కమిషనర్ రత్నరాజును మందలించారు. ప్రభుత్వ కార్యాలయం ఇలాగే ఉంటుందా అంటూ ప్రశ్నించారు. అక్కడ సిబ్బంది ఎవరు ఏ పని చేస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఆస్తులను కాపాడాలన్నారు. నగర పంచాయతీ ఆస్తులను గుర్తించాలన్నారు. అదేవిధంగా చెరువులకు కూడా హౌండరీలు గుర్తించి, చెరువులకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. నగర పంచాయతీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ రాధాకృష్ణమూర్తి, ఇఇ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

సీతానగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 : రైతు ఆరు గాలం కష్టపడిన పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మండలంలోని అంటిపేటలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం రెడ్డి లక్ష్మునాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ ఇంత తిండి పెట్టే రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అమ్మబోతే అడివి కాసబోతే కురివిలా తయారైందన్నారు. గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ సహాయం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ప్రకటి ంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాయని విమర్శించారు. రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి మద్దతు పలుకుతున్నాయని,



ఓట్ల కోసం వేదికలపై రైతే రాజు అని కల్లబొల్లి మాటలు చెబుతు న్నాయని అన్నారు. ఢిల్లీ నడిబొడ్డున దేశ రైతాంగం ఏడాది పాటు ఉద్యమమిస్తే వారిపై కేంద్రప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిం చిందన్నారు. అలాగే ప్రస్తుతం రైతుకు యూరియా, ఎరువులు సక్రంగా అందుబాటులో లేకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు లేక ప్రైవేట్ వ్యాపారస్తులు వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి రైతులు దివాలా తీస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలంటే రైతాంగం యావత్తు ఐక్యంగా ఉద్యమించి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నికైంది. మండల అధ్యక్షులుగా చిట్టి సూర్యనారాయణ, కార్యదర్శిగా సిరికి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులుగా రెడ్డి రాము, బల్ల నారాయణస్వామి, బొన్నాడ కృష్ణమూర్తి, రెడ్డి సత్యనారాయణ, పైల విశ్వనాథం, లంక గోపాలం, బంకురు నూకం నాయుడు, బోను స్వామి నాయుడు, గుల్ల తిరుపతి ఎన్నికయ్యారు.

మనసులో మాట
KANCHARLA



# ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆర్ఎంపి గ్రామీణ వైద్యులు వైద్య పరమైన జాగ్రత్తలు పాటించి ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి అన్నారు. గ్రామీణ వైద్యుల జోనల్ కార్యవర్గ సమావేశం విజయనగరం స్థానిక పిఎస్ ఆర్ కాంప్లెక్స్ లోని ఆ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యుల సంక్షేమానికి ప్రతి జిల్లాలో బ్యాంక్ అకౌంట్ ప్రారంభించి ఆ నిధిని సభ్యుల సంక్షేమానికి ఖర్చుచేయాలని, ఆర్ఎంపిలకు ప్రభుత్వ గుర్తింపు కోసం రాష్ట్ర నాయకత్వం ఫెడరేషన్ ద్వారా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ఆర్ఎంపి ప్రాథమిక వైద్యం చేస్తున్న ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి గెద్ద చిరంజీవి, గౌరవాధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, గౌరవ సలహాదారులు కోన ప్రకాష్, ఆరు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు మహిళా సభ్యులు భవాని ఝాన్సీ చౌదరి శ్రీనివాసరావు కోట్ల పైడ్రాజు సత్యనారాయణ అల్లాడ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న రైతు అతలాకుతలం



**పార్వతీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జిల్లాలో మొక్కజొన్న రైతులు అతలాకుతలమవుతున్నారు. అకాల వర్షాలతో అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లేక దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. క్వింటాపై రూ.500 వరకు నష్టానికి విక్రయించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోంది. ఏడాదికి మూడు పంటల చొప్పున రైతులు సాగు చేస్తున్నారు. దిగుబడైన మొక్కజొన్న గింజలను బాగా ఆరబెట్టి అమ్మాల్సిన పరిస్థితి ఉండడంతో రైతులు పడుకులు, రోడ్ల పక్కన ఆరబెడుతున్నారు. అకాల వర్షాలు పడుతుండడంతో ఆరబెట్టిన జొన్న గింజలు తడిసిపోయే పరిస్థితి నెలకొంది. జిల్లాలోని 15 మండలాల్లోనూ మొక్కజొన్న సాగు విస్తారంగా జరుగుతోంది. మెట్ట భూముల్లో ఎక్కువగా ఈ పంటనే పండిస్తున్నారు. దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో రైతులు దీని వైపు మొగ్గు చూపుతున్నారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో విస్తారంగా సాగు చేస్తున్నారు. ఇప్పటికే మొక్కజొన్న దిగుబడి జరిగింది. అమ్మకానికి రైతులు సిద్ధం చేస్తున్నారు. పండిన పంటను ఇళ్ళల్లో నిల్వ చేసుకోలేక రైతులు ఆరుబయట ప్రదేశాల్లో టార్పాలిన్లు కప్పి దాచుకోవాల్సి వస్తోంది. ఒక్కోసారి అకాల వర్షాలకు జొన్నలు తడిసిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరుబయట ఎండబెట్టిన జొన్నలు కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2400 ఉన్నప్పటికీ కొనుగోలు చేసే నాధుడు లేరు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. నాణ్యత, తేమశాతం వంటి కారణాలను సాకుగా చూపి వ్యాపారులు వారికి నచ్చిన వరకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పంట దిగుబడి ఎక్కువగా వుండడంతో వ్యాపారులు క్వింటాలు జొన్నలు సుమారు రూ.2వేలకే కొనుగోలు చేస్తున్నారు. నిల్వ చేసుకునే సామర్థ్యం లేకపోవడం తో రైతులు నష్టానికైనా వ్యాపారులకే అమ్ముతున్నారు. కొనుగోలు కేంద్రాలేవీ?జిల్లాలో విస్తారంగా మొక్కజొన్న సాగు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే గత కొంతకాలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పండించే పంట మొక్కజొన్న అయినప్పటికీ మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ప్రయివేటు వ్యాపారులకే విక్రయించాల్సి వస్తోంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కు గిట్టుబాటు ధర లభించక పోవడం తో రైతులు నష్టపోతున్నారు.

## ఫిర్యాదులపై చట్టపరిధిలో చర్యలు

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పిజిఆర్ఎస్‌కు అందిన ఫిర్యాదులపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఎఆర్ దామోదర్.. పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పిజిఆర్ఎస్ నిర్వహించి, అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్‌పి వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో కాన్ఫరెన్సులో మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎస్‌పి పి.సౌమ్యలత, ఎస్‌బి సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్‌బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు

డిపిటిసిలో మౌలిక వసతులు కల్పించాలి జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌పి ఎఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సారిపల్లిలోని డిపిటిసిని ఎస్‌పి ఆకస్మికంగా సందర్శించారు. ల

జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి త్వరలో సుమారు 140 మంది ట్రెయినీ కానిస్టేబుళ్లు శిక్షణకు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ ఎఎస్‌పి జి.నాగేశ్వరరావు, డిపిటిసి డిఎస్‌పి ఎం.వీరకుమార్, పాల్గొన్నారు. పండగ ఏర్పాట్లు పరిశీలన పైడితల్లమ్మ ఆలయాన్ని ఎస్‌పి దామోదర్ సందర్శించి, పూజలు చేశారు. పైడితల్లమ్మ పండగ ఏర్పాట్లను పరిశీలించారు.

## పెంచిన పని గంటలను వెనక్కి తీసుకోవాలి




**కురుపాం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై 8 గంటల నుంచి 13 గంటలకు పెంచిన పనిగంటలను వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రీన్ అంబాసిడర్లు, పంచాయితీ కార్మికులతో కలిసి నిరసన కురుపాంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, అందులో భాగంగానే శుక్రవారం అసెంబ్లీలో 8 గంటల పని దినాన్ని13 గంటలుగా మారుస్తూ కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉ ప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కె. సీతారాం, కార్మికులు సింహాచలం, చంటి, గౌరీ, వినోద్, పాండు, తదితరులు పాల్గొన్నారు. సాలూరు : పని గంటల పెంచుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కమిటీ నాయకులు టి.రవి, టి.శంకర్, టి.రాముడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి ఆ హామీ నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కార్పొరేటర్ల కోసం ప్రస్తుతం ఉన్న 8 గంటల పనిగంటలను 13గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం దారుణమన్నారు. ఒకవైపు కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఢిల్లీ వేదికగా కార్మిక వర్గం గొంతెత్తి పోరాడుతుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేస్తూ పని గంటలు పెంచుతున్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు ఒకలా, గెలిచిన తర్వాత మరోలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే పెంచిన పనిగంటలను తగ్గించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పోలరాజు, వెంకట్రావు, వెంకన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## మైన్స్ కార్మికుల నిరవధిక నిరసనలు

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ఆర్‌బిఎస్ఎస్ఎఫ్ఎన్, దాస్ కంపెనీ (యాజమాన్యం మున్నా బాబు) పరిధిలో గల దేవాడ మైన్స్ లీజు 2025 జనవరి 23వ తేదీన, సదానంధపురం మైన్స్ లీజు సెప్టెంబర్ 14 వ తేదీన పూర్తి అయ్యింది. కాబట్టి ఈ మైన్స్ పరిధిలోనూ, దీని ఆధారంగానూ గత 10 నుంచి 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న 503 మంది కార్మికులను విధుల నుంచి తొలగించి సర్వీసు సెటిల్ మెంట్ చేస్తామని యాజమాన్యంవారు గత మూడు నెలలు గా నోటీసులు యూనియన్ కు, నేరుగా కార్మికులకు పంపించారు. ఈ నోటీసులపై సెంట్రల్ లేబర్ కమిషనరు న్యూఢిల్లీ వారి కార్యాలయంలో ఒకసారి, వర్చు వల్ గా మూడు సార్లు గత నెల రోజులు గా చర్చలు జరిగాయి. యాజమాన్యం వారు లీజు పూర్తి అయ్యింది కాబట్టి సెటిల్ మెంట్ చేసేస్తాను అనే వాదన వినిపించగా, లీజు పూర్తైన మైన్స్ కు మళ్లీ టెండర్లలో యాజమాన్యం



వారు పాల్గంటున్నారు. ఇప్పటికే దేవాడ, గరివిడి, కొత్తకర్ర, గరికవలస మైన్స్ కు సంబంధించి టెండర్లు వేశారు.

సదానంధపురం మైన్స్ కు టెండర్లు వేయటానికి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తమకు సర్వీసు సెటిల్ చేయవలసిన అవసరం లేదని, ఒకవేళ ఈ యాజమాన్యంవారికి టెండర్లు రాకపోతే అప్పుడు మాత్రమే ఈ విషయం మాట్లాడుతామని తెలియజేశారు. తమ యాజమాన్యం ఈ మైనింగ్ వ్యాపారం లో ఉన్నంత కాలం తాము పనిచేసుకుంటామని, యాజమాన్యం వారు ఈ వ్యాపారాల నుంచి వైదొలగితే అప్పుడు మాత్రమే తమ సెటిల్ మెంట్ గురించి మాట్లాడుతామని కార్మికులు స్పష్టం చేశారు. యాజమాన్యం వారు సర్వీసు సెటిల్ మెంట్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మైన్స్ లీజులను పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ%ొ% కార్మికుల కుటుంబాలను రోడ్డు పైకి నెట్టేయకుండా కార్మికులందరికీ ఉపాధి కొనసాగించాలని కోరుతూ ఈ రోజు నుండి నిరవధిక నిరసన కార్యక్రమం డి ఎఫ్ ఎన్ లో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ ప్రారంభించగా, యూనియన్ నాయకులు ఎ.గౌరినాయుడు, విశ్వనాథ రాజు, అప్పలనాయుడు, సన్యాసినాయుడు, రమణ, పాపినాయుడు, సాంబ, వీరభద్రుడు, మైన్స్, ఆక్సైడ్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

## అర్జీదారుకు సరైన సమాధానం ఇవ్వాలి

**విజయనగరం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులకు సరైన సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతిరోజూ లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారించి, ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని, లేకుంటే సంబంధిత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పిజిఆర్ఎస్‌కు 240 వినతులు అందాయి. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, ప్రమీల గాంధీ, మురళి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 240 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంబంధించి రెవెన్యూ శాఖకు అత్యధికంగా 106 వినతులు అందాయి. పంచాయతీ శాఖకు 15, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్‌డిఎకు 28 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 9, విద్యా శాఖకు 2, హౌసింగ్‌కు 2, వైద్య శాఖకు 11, విద్యుత్ శాఖకు 5 వినతులు అందాయి.ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలి పిజిఆర్ఎస్ వినతులపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి తెలిపారు. పిజిఆర్ఎస్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒలు, తహశీల్దార్లను ఆదేశించారు. మ్యూటేషన్, వన్‌బి నమోదు, భూముల స్వరూపంపై తహశీల్దార్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మాజీ సైనికులకు కేటాయించిన భూములపై నిబంధనలు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేతుమాధవన్, డిఆర్ఒ ఎస్.శ్రీనివాసమూర్తి, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ నిర్వాసితులకు బెదిరింపులు

**శృంగవరపుకోట ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** జిందాల్ నిర్వాసితుల పోరాటాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం పూనుకుందా? జిందాల్ యాజమాన్యానికి అనుకూలంగా చర్యలకు ఉపక్రమించిందా? అందుకోసం పోలీసులను ఉసిగొల్పిందా?.. అంటే, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. చట్ట ప్రకారం తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు మూణ్నెల్లుగా పోరాడుతుంటే, పోలీసుల ద్వారా సర్కారు బెదిరింపు చర్యలకు దిగింది. అందులో భాగంగా నిర్వాసితులకు మద్దతుగా నిలిచిన వారిని ఒక్కొక్కరిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి, పోరాటం నుంచి వెనక్కి తగ్గాలని హుకుం జారీ చేస్తోంది. ప్రభుత్వ, పోలీసుల తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. జిందాల్ అల్యూమినియం కర్మాగారం నిర్మిస్తామని శృంగవరపుకోట మండలంలోని నాలుగు పంచాయతీల్లో 26 గ్రామాల నుంచి సుమారు 1166 ఎకరాల భూమిని సేకరించింది. భూమి తీసుకుని 18 ఏళ్లయినా కంపెనీ మాత్రం కట్టలేదు. నష్టపరిహారం చెల్లించడంతోపాటు కంపెనీ పెట్టాక అందులో షేర్లు, ఉద్యోగాలు ఇస్తామని జిందాల్ సంస్థ అప్పట్లో నమ్మబలికింది. వాస్తవానికి ఐదేళ్లలోపు పరిశ్రమలు పెట్టకపోతే భూమి వెనక్కి తీసుకుని, రైతులు లేదా సంబంధిత భూమి యజమానులకు ఇప్పించాలి. ఈ విషయం భూసేకరణ చట్టం -2013లో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రభుత్వం మాత్రం ఆ పని చేయలేదు సరికదా, ఎంఎస్ఎంఇ పార్కు పేరుతో సంబంధిత సంస్థకు భూమి మొత్తం కట్టబెట్టింది. ఈ విషయంలో మోసపోయిన రైతులు గగ్గోలు పెట్టినప్పటికీ, ప్రభుత్వానికి వినిపించలేదు.




# అవస్థల నడుమ చదువులు



**గుమ్మలక్ష్మీపురం ( మనసులో మాట ) , సెప్టెంబర్ 23 :** పారిశ్రామిక విద్య అభ్యసించి మంచి ఉద్యోగులుగా ఉన్నత స్థాయిలో ఉండాలని, భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని ఎంతో ఆసక్తితో సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు వస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం వసతి కల్పించినా భోజన సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులే స్వయంగా వంట చేసుకుని తరగతులకు వెళ్తున్నారు. దీంతో చదువు కోసం వచ్చిన విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. మండలంలోని భద్రగిరి రెసిడెన్షియల్ పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐటిఐ)లో చదువుతున్న విద్యార్థుల్లో కొంతమంది సాలూరు, మక్కువ, జియమ్మవలస, కురుపాం, పార్వతీపురం తదితర బయట ప్రాంతాల నుంచి వచ్చి చదువుతున్నారు. వీరు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉండడంతో స్థానికంగా ఉన్న వసతి గృహంలో ఉంటూ తరగతులకు వెళ్తున్నారు. ఇక్కడ 20మంది వరకు విద్యార్థులు ఉంటున్నారు. అయితే ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం భోజన ఏర్పాట్లు చేయకపోవడంతో ఇంటి నుంచి వంట పాత్రలు, బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర వస్తువులను తీసుకొచ్చి స్వయంగా వంట చేసుకుంటున్నారు. ప్రతిరోజు విద్యార్థులు ఒక గంట సమయం వంట పని చేసుకుని తరగతులకు హాజరవుతున్నారు. కనీస సౌకర్యాలు కరువు భద్రగిరి ఐటిఐ వసతి గృహం విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. శిథిలమైన గదుల్లో ఉంటున్న విద్యార్థులు క్షణక్షణం భయంతో గడపాల్సి వస్తుంది. ఉన్న ఒక్క బోరు పైనే ఆధారపడి వంటలు, స్నానాలు, బట్టలు ఉతకడం వంటి పనులు చేస్తున్నారు. మరుగుదొడ్లు ఉన్నా రన్నింగ్ వాటర్ లేకపోవడంతో నిరుపయోగమయ్యాయి. స్వచ్ఛమైన నీటి కోసం సమీపంలో ఉన్న పాలిటెక్నికల్ కళాశాలకు వెళ్లి తాగుతున్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమం పూర్తిగా విస్మరించింది. ఇక్కడ సరైన సౌకర్యాల్లేకపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చి చదివేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. 15 ఏళ్ల క్రిందట అడ్మిషన్‌తో పోల్చుకుంటే దాదాపు సగ్గానికి సగం తగ్గిపోయింది. వసతి గృహం భవనం కూడా పూర్తిగా శిథిలమవుతోంది. కిటికీలు, తలుపులు పాడయ్యాయి. విద్యార్థులకు రక్షణ కరువైంది. ఐటిఐ విద్యార్థుల సమస్యలను అధికారులు గుర్తించి పరిష్కరిస్తే ఏజెన్సీలో పారిశ్రామిక విద్య మెరుగుపడుతుందని గిరిజన సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.